బీమా చెక్కు అందజేత

ఎల్లారెడ్డిపేట : తెలంగాణ భవన్‌లో బీమా చెక్కును అందిస్తున్న కేటీఆర్

ఎల్లారెడ్డిపేట, మే 26 : ఇటీవల మండల కేంద్రానికి చెందిన పెంటం కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా కుమార్ భార్య రూపకు మంజూరైన రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అందించారు. కేటీఆర్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ముస్తాబాద్, మే 26 : మండలంలోని గన్నెవానిపల్లె పంచాయతీ పరిధిలోని నిమ్మలవాని పల్లె నిమ్మల ప్రభాకర్ రెండు నెలల క్రితం మరణించాడు. దీంతో ఏప్రిల్ 15న తెలంగాణ భవన్‌లో క్లెయిమ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహకారంతో మంజూరైన ఇన్సూరెన్స్ రెండు లక్షల మంజూరు ఆర్డర్ కాపీని ప్రభాకర్ భార్య లక్ష్మికి అందించినట్లు పార్టీ మండల్ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు తెలిపారు. ఇక్కడ తెలంగాణ భవన్ ఇన్‌చార్జి సోమా భరత్‌కుమార్, శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చీటి వెంకట నర్సింగరావు, చిప్పలపల్లి మాజీ సర్పంచ్ దేవయ్య నాయకులున్నారు.

ముస్తాబాద్ : రెండు లక్షల బీమా ఆర్డర్ కాపీని బాధిత కుటుంబానికి అందజేస్తున్న ఆఫీస్ సిబ్బంది

గ్యాడ్యుయేషన్ డే వేడుక

గ్రాడ్యుయేషన్‌డే వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, కళాశాల యాజమాన్యం

సిరిసిల్ల టౌన్, మే 26: జిల్లా కేంద్రంలో ఆదివారం వికాస్, పీజీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్‌డే వేడుకను ఘనంగా నిర్వహించారు. శ్రీ రేణుకా ఎల్లమ్మ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాతవాహన యూనివర్సిటీ ప్రిన్సిపల్, కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ హరికాంత్, కీనోట్ స్పీకర్ డాక్టర్ కెప్టెన్ మధుసూదన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. 2023-24విద్యా సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకను నిర్వహించడం నూతనోత్సాహం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో వికాస్ విద్యాసంస్థల నిర్వాహకుడు గుగ్గిళ్ల జగన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు నమ్మవద్దు

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- +94755455869 నంబర్ నుంచి వచ్చే మోసపూరిత వాట్సాప్ మెస్సేజ్‌లను లను నమ్మవద్దు

కలెక్టరేట్, మే 26 : జిల్లాలో వివిధ సోషల్ మీడియాల్లో తన పేరిట వచ్చే తప్పుడు కథనాలు, +94755455869 నంబర్ నుంచి వచ్చే వాట్సాప్ మెస్సేజ్‌లను జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ పేరిట మోసపూరిత మెస్సేజ్‌లు, పలు తప్పుడు కథనాలు, వాట్సాప్, ఫేస్‌బుక్, వివిధ సోషల్ మీడియాల్లో ప్రచారం అవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. జిల్లా అధికారులు, ప్రజలు వీటిని ఎవరూ నమ్మవద్దని అలాగే ఇలాంటి మెస్సేజ్‌లు సోషల్ మీడియాలో ఎవరికీ షేర్ చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

LOST

★Thipparam Rajashekar, S/o. Chandrachari, H.No. 8-2-114, Gandhnagar Sircilla Town & Mandal Rajanna Sircilla Dist. My Pass Port No. L8218922 Lost going by Bike from House to Bus Stand any One Find call Me: 9553159151

NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కూలీల భద్రత ముఖ్యం

బోయినపల్లి, మే 26: ఉపాధిహామీ కూలీల భద్రత ముఖ్యమని ఎంపీడీవో జయశీల అన్నారు. రత్నంపేటలో ఉపాధి హామీ పథకం కింద కూలీలతో వరద కాలువ మట్టి తీసి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చుతున్నారు. వరద కాలువ మట్టి తీయడం ప్రమాదకరంగా ఉండడంతో శనివారం సీపీఐ నాయకులు వెళ్లి అడ్డుకున్నారు. ఈ విషయమై వారు ఎంపీడీవో జయశీల దృష్టికి తీసుకు రాగా ఆమె ఆదివారం వరద కాలును పరిశీలించి ప్రమాదకరంగా ఉన్నదని పనులు నిలిపి వేయాలని ఉపాధి హామీ క్షేత్ర సహాయకునికి చెప్పారు. అంతిమంగా ఉపాధి కూలీల భద్రతే ముఖ్యమని ఆమె చెప్పారు.

పోచమ్మ బోనాలు

ఇల్లంతకుంట, మే 26 : మండలంలోని ముస్కానిపేటలో ఆదివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు చేశారు. పంటలు బాగా పండి గ్రామస్తులు సంతోషంగా ఉండాలని పోచమ్మకు బోనాలు తీసుకువెళ్లి నైవేద్యం పెట్టి సమర్పించి చెల్లించుకున్నారు.

బాధిత కుటుంబానికి సాయం

ఎల్లారెడ్డిపేట, మే 26: సింగారం గ్రామానికి చెందిన ముత్యాల బాలకిషన్ ఇటీవల విద్యుదాఘాతంతో మరణించగా అదే గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పరామర్శించి సాయమందించారు. ఆదివారం బాదిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ.5వేలు అందించారు. ఇక్కడ నాగరాజు, దేవరాజు, దేవయ్య, మల్లేశ్, సురేశ్ ఉన్నారు.

అకాల నష్టం

- ప్రకృతి విపత్తుతో విద్యుత్ సంస్థకు రూ.50 లక్షల నష్టం
- నేలకూలిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు

తంగళ్లపల్లి మండలం మండేపల్లిలో విరిగిపడ్డ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

తంగళ్లపల్లి మండల కేంద్రంలో విరిగిన విద్యుత్ స్తంభం

రాజన్న సిరిసిల్ల, మే 26 (నమస్తే తెలంగాణ) : జిల్లాలోని పలు మండలాల్లో శనివారం సృష్టించిన ఈదురుగాలుల బీభత్సానికి రూ.లక్షల్లో నష్టం వాటిల్లింది. సిరిసిల్ల పట్టణంతోపాటు తంగళ్లపల్లి, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, కోనరావుపేట మండలాల్లో అతి వేగంగా వచ్చిన ఈదురుగాలులకు అనేక ఇండ్ల పైకప్పులు లేచిపోయి, ఇండ్లు దెబ్బతిన్నాయి. రోడ్లవెంట ఉన్న భారీ వృక్షాలు నేలకూలాయి. వందలాది విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు పడిపోయి విద్యుత్ వైర్లు తెగి కిందపడ్డాయి. ఒక్కటి కాదు రెండు కాదు రెండు వందలకు పైగా విద్యుత్ స్తంభాలు విరిగి పోవడంతో పల్లెల్లో గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచి పోయింది.

యుద్ధప్రతిపాదికన చర్యలు

ప్రకృతి విపత్తు తెచ్చిన నష్టాన్ని పూరించేందుకు సెస్ సంస్థ రంగంలోకి దిగింది. చైర్మన్ చిక్కాల రామారావు, ఎండీ సూర్యచంద్రారావు, డీఈ రాంసుబ్బారెడ్డి ఆధ్వర్యం లో 150 మంది సిబ్బంది రంగంలోకి దిగారు. ఇల్లంతకుంట, తంగళ్లపల్లి, ఎల్లారెడ్డిపేట, చందుర్తి, కోనరావుపేట, సిరిసిల్ల మండలాల్లో విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. సుమారు 150 స్థంభాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు కూడా ఉన్నందున రూ.50 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు. విరిగిపడ్డ విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని మండలాల్లో శనివారం రాత్రి నుంచి ఆదివారం సాయంత్రం వరకు కరెంటు సరఫరా కాలేదు. గృహాలకు మాత్రం కరెంటు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు. గాలి దుమారం తాకిడికి దాదాపు 50 ఇండ్ల పైకప్పులు లేచిపోయినట్లు అధికారుల ప్రాథమిక సమాచారం. వీటి నష్టం సుమారు రూ.50 లక్షలకు పైనే ఉంటుందని తెలిపారు. కాగా కోళ్ల ఫారాల్లోని రేకుల షెడ్లు సైతం దెబ్బతిన్నాయి. నష్టంపై రెవెన్యూ, సెస్ సిబ్బంది గ్రామాల్లో సర్వేలు చేస్తున్నారు. రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో జరిగిన నష్టంపై సమాచారం అందే అవకాశాలున్నాయి. కాగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సెస్ అధికారులు, రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. పంటచేలు, చెరువు గట్ల పక్కన పెద్దఎత్తున ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు పడిపోయి విద్యుత్ వైర్లు తెగి కింద పడ్డాయి. వాటిని సరిచేస్తున్నారు. విద్యుత్ సరఫరా అందించే ప్రయత్నాలు చేస్తున్నారు.

ఈదురుగాలులకు పైకప్పులు ధ్వంసం

నిజామాబాద్‌ని హరిహర రైస్‌మిల్లులో ధ్వంసమైన రేకులు

కోనరావుపేట, మే 26: మండలంలోని నిజామాబాద్ గ్రామంలో ఈదురుగాలులకు హరిహర రైస్‌మిల్లులో రేకుల షెడ్డు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో రేకులు పూర్తిగా లేచిపోగా ఇంట్లోని సామగ్రి, బియ్యం బస్తాలు తడిసిపోయాయి. అలాగే గాలి దుమారంతో గ్రామంలో రైతు నాగయ్యకు చెందిన కోళ్ల ఫారం రేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై పోలీసుల కొరడా

- సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులు
- మూడు కేసులు నమోదు

గల్ఫ్ ఏజెంట్ ఆఫీసులో తనిఖీలు చేస్తున్న పోలీసులు

సిరిసిల్ల తెలంగాణ చౌక్, మే 26 : రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై పోలీసులు కొరడా ఝుళిపించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా మోసాలకు పాల్పడుతున్న ఏజెంట్లపై శనివారం రాత్రి ఏకకాలంలో దాడులు నిర్వహించినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సిరిసిల్ల డీఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బృందాలుగా ఏర్పడి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ క్రమంలో తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్, రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బొండు ఆంజయ్య, గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ఓరగంటి లక్ష్మణ్‌ను నకిలీ ఏజెంట్లుగా గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గతేడాది జిల్లా వ్యాప్తంగా 43 కేసులు నమోదుకాగా, ఈ సంవత్సరం 19 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయినా, డబ్బులు, పాస్‌పోర్టులు తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నా.. పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. విదేశాల్లో ఉద్యోగాలు, ఉపాధి కోసం వేళ్ళే వారికి నకిలీ వీసాలు ఇచ్చి మోసాలకు పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. లైసెన్స్ కలిగి ఉన్న ఏజెంట్ల ద్వారానే వీసాలు పొందాలని సూచించారు. గల్ఫ్ దేశాలకు వెళ్ళేవారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకునేందుకు పోలీస్‌శాఖను సంప్రదించాలని పేర్కొన్నారు.

పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

చందుర్తి, మే 26 : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధానోపాధ్యాయుడు ఎడ్ల కిషన్ అన్నారు. ఆదివారం మండలంలోని జోగాపూర్‌లో ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని విద్యతో పాటు ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందుతాయన్నారు. ఇక్కడ గుడిపేట ప్రధానోపాధ్యాయులు కంకణాల కవిత, ఉపాధ్యాయులు పాము వెంకటేశ్వర్లు, గుడిమల్ల సురేశ్, అంగన్వాడీ టీచర్ రమాదేవి గ్రామస్తులున్నారు.

ఒకరిపై కేసు నమోదు

సిరిసిల్ల రూరల్, మే 26: తంగళ్లపల్లి మండల కేంద్రంలో వ్యభిచారం నడిపిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన ఒక మహిళ మరో యువతితో తన ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నదనే సమాచారంతో ఎస్ఐ తన సిబ్బందితో శనివారం తనిఖీ చేయగా రాహుల్ అనే వ్యక్తి పట్టుబడినట్లు పేర్కొన్నారు. దీంతో తనను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఇల్లంతకుంట, మే 26 : మండల కేంద్రంలోని బతుకమ్మ తెప్ప వద్ద గంజాయి తాగుతూ పట్టుబడిన నలుగురిపై ఆదివారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని రూరల్ సీఐ సదన్ కుమార్ తెలిపారు. వారి వద్ద 100 గ్రాముల గంజాయి, పల్సర్ బైక్ సీజ్ చేశామని పేర్కొన్నారు. ఎస్ఐ రాజు గౌడ్, సిబ్బందిని సీఐ అభినందించారు.

రాజన్నకు పోటెత్తిన భక్తజనం

ఆలయంలో భక్తులు

వేములవాడ టౌన్, మే 26 : వేసవి సెలవులు ముగుస్తుండడంతో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. భక్తులు కోడెమొక్కు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆర్జితసేవల ద్వారా రాజన్నకు సుమారు రూ.16 లక్షల ఆదాయం సమకూరినట్లు, రాజన్నను సుమారు 25 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు.

బైక్ అదుపుతప్పి యువకుడి మృతి

రాంనగర్, మే 26 : కొత్తపల్లి మండలం శ్రీరాములపల్లి స్టేజీ వద్ద వేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కల్వర్టును ఢీకొన్న ప్రమాదంలో వాహనదారుడు దుర్మరణం చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామానికి చెందిన జక్కుల రాజశేఖర్ కరీంనగర్‌లో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం 5గంటలకు విధులను ముగించుకొని బైక్‌పై స్వగ్రామానికి తిరిగి వెళ్తున్న క్రమంలో శ్రీరాములపల్లి స్టేజీ వద్దకు రాగానే వాహనం అదుపు తప్పి కల్వర్టు గోడను బలంగా ఢీకొట్టడంతో రాజశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అతడికి ఇటీవలే వివాహం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కొత్తపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని కరీంనగర్ దవాఖానకు తరలించారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

కోనరావుపేట, మే 26: మండలంలోని వెంకట్రావుపేటలో ప్రమాదవశాత్తు మట్టి దిబ్బలు కూలి ఇటీవల మృతి చెందిన మారు పాక రాజవ్వ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భరోసా కల్పించారు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను స్థానిక నేతలతో కలిసి పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానూభూతి తెలిపారు. అనంతరం గాయాలపాలైన వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, నేతలు బైరగోని నందుగౌడ్, పల్లం నర్సయ్య పాల్గొన్నారు.

ఒకరి అరెస్ట్

కోనరావుపేట, మే 26: ఇసుక రవాణాలో అక్రమ వసూళ్లకు పాల్పడిన ఒకరిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలోని మూలవాగులో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌లో అక్రమంగా బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న మాజీ సర్పంచ్ మంతెన సంతోష్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. గత జనవరిలో కోనరావుపేట ట్రాక్టర్ యజమానులు చేసిన ఫిర్యాదు మేరకు అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. సర్పంచ్ అరెస్ట్‌ను నిరసిస్తూ గ్రామస్తులు రెండు ట్రాక్టర్లలో తరలివెళ్లి మండల కేంద్రంలో రోడ్డుపై ఆందోళన చేశారు.

కార్పెట్ అందజేత

వేములవాడ రూరల్, మే 26: వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీస్తు సంఘం చర్చికి కార్పెట్‌ను అందజేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ రోమాల ప్రవీణ్ పేర్కొన్నారు. ప్రవీణ్ మాట్లాడుతూ, త్వరలోనే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఇక్కడ పాలకుర్తి పరశురాములు, రోమాల తిరుపతి, కమలాకర్, ప్రశాంత్, భరత్, సుధీర్, పాస్టర్ శంకర్ తదితరులున్నారు.

• ఆత్మీయ సమ్మేళనాలు

వేములవాడ టౌన్: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులతో విద్యార్థులు


కోనరావుపేట: నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

వేములవాడ టౌన్, మే 26 : పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని మహదేవ్ బంకెట్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. శ్రీ వెంకటరమణ ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పిల్లాపాపలతో ఉత్సాహంగా గడిపారు. గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పారువెళ్ల శ్రీనివాస్, జగన్మోహన్, ప్రతాప శివప్రసాద్, ఎల్ల పోశెట్టి, సరళ, విద్యార్థులు నక్క శ్యాం కుమార్, నేరెళ్ల రాదిక, ఎనుగంటి శివప్రసాద్, రాపర్తి సాయి కృష్ణ, రజనీ, ఎండీ షాదుల్లా, ఆరెల్లి నరేశ్, పొలాస కృష్ణ, శివాపర్ణ, సంతోష్, గంగాధర్, బొడిగె దీపక్, యామ బాబు పాల్గొన్నారు.

కోనరావుపేట, మే 26 : మండలంలోని నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03వ సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఒకరినొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లో తిరుగుతూ ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం గురువులను శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. రోజంతా ఉత్సాహంగా గడిపారు.

'నలిమెల'కు పురస్కారం

హైదరాబాద్‌లో నలిమెల భాస్కర్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

ఎల్లారెడ్డిపేట, మే 26: నారాయణపూర్‌కు చెందిన ప్రముఖ కవి నలిమెల భాస్కర్ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో ఆచార్య శ్రీహరిజీవన సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ ఆడిటోరియంలో నలిమెల భాస్కర్ దంపతులను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

'వాలీబాల్' విజేత బొప్పాపూర్

ఎల్లారెడ్డిపేటలో విజేతలకు బహుమతిని అందిస్తున్న సీఐ

ఎల్లారెడ్డిపేట, మే 26: మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనంలో జరిగిన దోస్తీ మీట్-2024 వాలీబాల్ జట్టు విజేతగా బొప్పాపూర్ జట్టు నిలిచింది. ఆదివారం పోటీల విజేతలకు సీఐ శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమాకాంత్, పీఈటీ ప్రభాకర్ తదితరులున్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న క్లాస్‌మేట్స్

ఇల్లంతకుంట, మే 26 : మండలంలోని రామోజీపేట గ్రామానికి చెందిన పెండెల రవి (34) ఇటీవల అనారోగ్యంతో మరణించగా క్లాస్‌మేట్స్ ఆర్థిక సాయం చేశారు. 2004-05 విద్యా సంవత్సరం విద్యార్థులు రవి కుటుంబానికి ఆదివారం రూ.33 వేల ఆర్థిక సహాయం చేశారు. ఇక్కడ గొడిసెల జితేందర్ గౌడ్, పయ్యావుల జనార్దన్, ఎర్ర బాబు, పసుల ఎశ్లైలం, బొప్ప కార్తిక్, కోలపురం మహేశ్, కముటం రవి, తూముల దేవరాజు, పలుమారి కొమురయ్య, బస్వరాజు రాజు తదితరులున్నారు.

టాపర్లకు సన్మానం


టాపర్లను సన్మానిస్తున్న ముదిరాజ్ సేవాసమితి సభ్యులు

ముస్తాబాద్, మే 26 : జిల్లాలోని ముదిరాజ్ సామాజిక వర్గం పది, ఇంటర్ టాపర్లను సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించినట్లు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్, సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సేవా సమితి అధ్యక్షుడు జెల్ల వెంకటస్వామి తెలిపారు. ఇక్కడ బొజ్జ కనుకయ్య, కంకణాల భద్రాచలం, చొక్కాల రాము, శ్రీనివాస్, యాదగిరి, బొజ్జ లక్ష్మీరాజం, సరుగు నరేశ్, భిక్షపతి, బాబు, తునికి నరేశ్, గొడుగు హరికుమార్ ఉన్నారు.

వస్త్ర దుకాణం ప్రారంభం

వస్త్ర దుకాణం ప్రారంభిస్తున్న ఎంపీపీ మానస

సిరిసిల్ల రూరల్, మే 26: తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి చౌరస్తాలో డీసెంట్ కిడ్స్‌వేర్ అండ్ సారీ సెంటర్‌ను ఆదివారం ఎంపీపీ మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయం ఉపాధి కోసం నూతన బట్టల దుకాణం ఏర్పాట చేయడంపై అభినందించారు. ఇక్కడ నర్సయ్య, మ్యన కార్తీక్, సద్దాం ఉన్నారు.

విద్యార్థినికి అభినందన

గంప వజ్రమ్మ విద్యా పురస్కార్‌కు ఎంపికైన బందనకల్ విద్యార్థి ప్రణవిని అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

ముస్తాబాద్, మే 26 : వెంకట్ ఫౌండేషన్ గంప వజ్రమ్మ విద్యా పురస్కార్ 2024 సంవత్సరానికి బందనకల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రణవిని ఎంపిక చేశారు. కరీంనగర్ జిల్లాలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా విద్యార్థికి గోల్డ్ మెడల్, నగదు పురస్కారం ప్రశంసా పత్రం అందించి అభినందించారు. దీనిపై పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం పాఠశాలలో విద్యార్థిని అభినందించారు.

హోటళ్లలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

తెలంగాణ చౌక్, మే 26: వేములవాడ పట్టణంలో శనివారం రాత్రి లాడ్జిలు, హోటళ్లపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలను నివారించడానికే తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. లాడ్జిల్లో బసకోసం వచ్చేవారి ఆధార్ కార్డులు, ఇతర ఐడెంటిటీ కార్డులు తప్పకుండా తీసుకోవాలని సూచించారు.